# తిరుప్పావై

కర్కటే పూర్వ ఫల్గుణ్యాం తులసీంకాననోద్భవాం
పాండ్యే విశ్వంభరాం గోదాం వందే శ్రీరంగనాయకీమ్

నీళాతుఙ్గ  స్తనగిరి తటీ సుప్తముద్బోధ్య కృష్ణం
పారార్ధ్యం స్వం శృతి శత శిర స్సిద్ధమధ్యాపయన్తీ
స్వోచ్చిష్టాయాం ప్రజనిగళితం యా బలాత్ కృత్య భుజ్క్తే
గోదా తస్యై నమ ఇద మిదం భూయ ఏ వాస్తు భూయ:

అన్నవయల్ పుదువై యాణ్డాళ్ అరఙ్గర్కు
పన్ను తిరుప్పావై పల్ పదియం - ఇన్నిశైయాల్
పాడికొడుత్తాల్ నఱ్పామాలై పూమాలై
శూడికొడుత్తాళై చ్చొల్లు
శూడికొడుత్త శుడర్కొడియే! నాడి నీ
వేఙ్గడవఱ్కెన్నై విదియెన్రవిమ్మాట్రమ్
నాఙ్గడవా వణ్ణమే నల్గు

మార్ గళిత్తిఙ్గళ్ మదినిఱైన్ద నన్నాళాల్
నీరాడ ప్పోదుర్! పోదుమినో నేరిళైయీర్
శీర్ మల్ గుమ్ ఆయ్ ప్పాడి శెల్వచ్చిఱుమీర్ కాళ్!
కూర్ వేల్ కొడుందొళిలన్ నన్దగోపన్ కుమరన్
ఏరార్ న్దకణ్ణి యశోదై యిళం శిఙ్గమ్
కార్ మేని చ్చెఙ్గణ్ కదిర్ మది యమ్బోల్ ముగత్తాన్
నారాయణనే నమక్కే పఱైతఱువాన్
పారోర్ పుగళ ప్పడిన్దేలో రెమ్బావాయ్ 1

నిర్మలాభరణముల దాల్చి సంపదలు పెంపుగాగన్న రేపల్లె లో నివసించు కన్యలారా! మాసములలో గొప్పదగు మార్గశీర్షమిది. పూర్ణచంద్రునితో గూడిన శుక్ల పక్షము మనము తలపెట్టిన వ్రతమును ఆచరించుటకు ఉషఃకాలమున లేచి స్నానమొనర్చవలసి యున్నదిగా! రండు. వాడియగు ఈటెను ధరించి శ్రీకృష్ణుని నొప్పించు

చిన్న పురుగునుగూడ క్రూరముగా శిక్షించు స్వభావముగల నందగోపుని కుమారుడును, అందము గులుకు కన్నులుగల యశోద కన్న సింహపు కొదమయు,నీలమేఘము బోలిన శరీరము, ఎర్ర తామరల వంటి కన్నులు, సూర్యునివంటి ప్రకాశము, చంద్రునివలె ఆహ్లాదకరమైన మోమును గల నారాయణుడే మన కోరికలను తీర్చువాడగును

వైయత్తు వాళ్ వీర్ గాళ్! నాముం నంపావైక్కు
శెయ్యుం కిర్శైగళ్ కేళీరో పాత్కడలుళ్
పైయత్తు యిన్ర పరమనడిపాడి
నెయ్యుణ్ణోం పాలుణ్ణోం నాట్కాలే నీరాడి
మైయిట్టెళుదోం మలరిట్టు నాముడియోమ్
శెయ్యాదన శెయ్యోం తీక్కుఱళై చ్చెన్రోదోం
ఐయముం పిచ్చెయుం ఆన్దనైయుం కైకాట్టి
ఉయ్యుమారెణ్ణి ఉగన్దేలో రెంబావాయ్ 2

తా: భూమిలో నివసించు భాగ్యవతులారా! మేము మా వ్రతమునకు జేయు కృత్యములు వినుడు. క్షీరసాగరమున పరుండిన సర్వాధికుడగు శ్రీయఃపతి యొక్క చరణములను కీర్తించి, అతడనుగ్రహించు వరకు నేయి భుజింపము, పాలు త్రాగము, ఉషఃకాలమున స్నానముచేసి కంటికి కాటుక తీర్పము, సుగన్ధ పుష్పములను తలలో ముడువము. అనర్థకరములైన పొల్లుమాటలు, కొండెములు పలుకము. అర్థులు తృప్తిపడువరకు బిచ్చము పెట్టి ఆత్మోజ్జీవన మార్గము నరసి ఆనందముతో దానిని అనుష్ఠింతుము.

ఓఙ్గి యులగళన్ద ఉత్తమన్ పేర్ పాడి
నాఙ్గళ్ నంపావైక్కుచ్చాత్తి నీరాడినాల్
తీఙ్గిన్రి నాడెల్లాం తిఙ్గళ్ ముమ్మారి పెయ్ దు
ఓఙ్గు పెరుంశ్నెన్నె లూడు కయలుగళ
పూఙ్గువళై ప్పోదిల్ పొఱివణ్డు కణ్పడుప్ప
తేఙ్గాదే పుక్కిరున్దు శీర్ త్తములై పట్రి
వాఙ్గ క్కుడం నిఱైక్కుం వళ్ళల్ పెరుం పశుక్కళ్
నీఙ్గాద శెల్వం నిఱైన్దేలో రెంబావాయ్ 3

విక్రమించి మూడులోకములను తన దివ్యచరణములచేత కొలిచిన పురుషోత్తముని దివ్యనామములను పాడుచు, మన వ్రతమునకు తగినట్లు వేకువ జామున మునిగిన, సర్వదేశములందును నెలకు మూడు వానలు కురియును. పొలములలో వాలుగ చేపలు త్రుళ్ళింతలిడుచిండును. కలువ పువ్వులలో తుమ్మెదలు నిదురించుచుండును. గొప్ప ఆవులు పొదుగున చేయి పిండు కొలది కుండల కొలదిగ పాలు విడువక యొసగును కొఱవని సంపదలు నిండును

ఆళిమళైక్కణ్ణా! ఒన్రు నీ కై కరవేల్
ఆళియుల్ పుక్కు ముగందుకొడు ఆర్తేఱి
ఊళి ముదల్వన్ ఉరువం పోల్ మెయ్ కఱుత్తు
పాళియందోళుడై పర్బనాబన్ కైయిల్
ఆళిపోల్ మిన్ని వలంబురిపోల్ నిన్ర్రదిర్ న్దు
తాళాదే శార్ ఙ్గ ముదైత్త శరమళై పోల్
వాళ వులగినిల్ పెయ్ దిడాయ్ నాఙ్గళుమ్
మార్ గళి నీరాడ మగిళ్ న్దేలోరెంబావాయ్ 4

సముద్రము వలె గంభీరమైనవాడా! వర్షమునకు నిర్వాహకుడగు వాడా! కొంచెమైన వంచన చూపక నీవు సముద్రమునందలి నీళ్ళను కడుపునిండుగ ద్రావి గర్జించి ఆకాశమందెల్ల నిండి భగవంతుని దివ్య శరీరమువలె నల్లని కాంతితో నొప్పారి బలమైన భుజములుగల పద్మనాభుని చేతిలోని సుదర్శనమువలె మెరసి, పాంచజన్యము వలె గర్జించి చలింపక నిలిచి శార్ ఙ్గమునుండి విడువబడు బాణములవలె వర్షముల కురిసిన, లోకులెల్ల జీవించునట్లును, మార్గశిర మాసమున వ్రతమును అనుష్ఠించు మేము స్నానము చేసి సంతోషించునట్లును, వర్షము కురిపింపవలయును

మాయనై మన్ను వడమదురై మైన్దనై
తూయ పెరునీర్ యమునై త్తురైవనై
ఆయర్ కులత్తినిల్ తోన్రుం మణివిళక్కై
తాయై క్కుడల్ విళక్కం శెయ్ ద దామోదరనై
తూయోమాయ్ వన్దునాం తూమలర్ తూవిత్తొళుదు
వాయినాల్ పాడి మనత్తినాల్ శిన్దిక్క
పోయపిళైయుం పుగుతరువాన్ నిన్రనవుం
తీయనిల్ తూశాగుం శెప్పే లోరెంబావాయ్ 5

మాయలో నిపుణుడును, ఉత్తర మధురానగరమునకు ప్రభువును, పరిశుద్ధ జలములతో నిండిన యమునా నదీతీరమున విహరించువాడును, గోకులమున దోచిన రత్న దీపమును, కన్న తల్లి కడుపునకు వన్నె తెచ్చిన వాడును, దామోదరుడను పేరు కల వాడగు శ్రీ కృష్ణుని చేరి పరిశుద్ధములైన పువ్వుల సమర్పించి మ్రొక్కి నోరార కీర్తించి మనసార ధ్యానించినచో మునుపు మనము చేసిన పాపములు, ఇక సంభవింప గల పాపములును నిప్పున పడిన దూది వలె భస్మమై పోవును.

పుళ్ళుం శిలమ్బినగాణ్ పుళ్ళరై యన్ కోయిలిల్
వెళ్ళై విళిశఙ్గిన్ పేరరవం కేట్టిలైయో?
పిళ్ళాయ్ ఎళుందిరాయ్ పోయ్ ములై నఞ్జుణ్డు
కళ్ళచ్చకటం కలక్కళియ క్కాలోచ్చి
వెళ్ళత్తరవిల్ తుయిలమర్ న్ద విత్తినై
ఉళ్ళత్తుక్కొణ్డు మునివర్ గళుమ్ యోగిగళుమ్
మెళ్ళ వెళుందు "అరి" యెన్ర పేరరవం
ఉళ్ళం పుగుందు కుళిర్ న్దే లోరెంబావాయ్ 6

పక్షులు కలకల కూయుచున్నవి - పక్షిరాజగు గరుత్మంతునకు ప్రభువగు నారాయణుని దేవాలయము నుండి తెల్లని శంఖము యొక్క ధ్వని వినవచ్చుచున్నది కదా -- చిన్నారి కన్నియా! మేలుకొనుము. పూతనయొక్క విషపు చనుబాలు త్రావి, వంచకుడగు శకటాసురుని చిన్ని అడుగులతో నుగ్గు చేసి, క్షీరసాగరమున శేష శయనమున పరుండిన సర్వకారణుడైన నారాయణుని స్మరించువారును, యోగాభ్యాస పరులై హృదయమున నిల్పి మెల్లగా నిదుర మేల్కొని పలుకుచున్న హరి హరి యను శబ్దము నులకు విందై నెమ్మదిలో జొచ్చి సుఖమును చేకూర్చుచున్నది

(భగవదనుభవమును మరచి నిద్రించుచున్న ఒక గోపికను మేల్కొలుపుచు చెప్పిన పాశురము)
కీశు కీశెన్రు ఎఙ్గుం ఆనై చ్చాత్తం కలన్దు
పేసిన పేచ్చరవం కేట్టిలై యో ప్పేయ్ ప్పెణ్ణే!
కాశుం పిఱప్పుం కలగలప్ప క్కై పేర్ త్తు
వాశ నఱుఙ్కుళలాయ్ చ్చియర్ మత్తినాల్
ఓశై పడుత్త తయిరరవం కేట్టిలైయో?
నాయగ పెణ్పిళ్ళాయ్! నారాయణన్ మూర్తి
కేశవనై ప్పాడవుం నీ కేట్టే కిడత్తియో
తేశ ముడైయాయ్ తిఱవేలో రెంబావాయ్ 7

కాటుక పిట్టలు(భారద్వాజ పక్షులు) ఒకదానితో ఒకటి సందడించుచు కీచు కీచుమని కూయుచున్నవి. నీవు వినలేదా? దయ్యము పట్టిన దానివలె నిదురించుచున్నదానా! సువాసన లెగజిమ్ము కొప్పులు గల గొల్లకాంతుల మెడలోని హారములు శబ్దించుచుండ కవ్వములతో పెరుగు చులుకుచున్న సవ్వడి నీ చెవిన బడలేదా? కన్యల కెల్ల నాయకురాలగుదానా? స్వామియు, నారాయణుడును, కేశి యను రక్కసుని గూల్చిన వాడును అగు శ్రీ కృష్ణుని మేము కీర్తించుచుండుటను వినపడక డకున్నావే! తలుపు తెరువుము.

కీళ్ వానం వెళ్లెన్రు ఎరుమై శిరువీడు
మేయ్ వాన్ పరన్దనకాణ్ ముక్కుళ్ళ పిళ్ళైగళుం
పోవాన్ పోగిన్రారై ప్పోగామల్ కాత్తు ఉన్నై
కూవువాన్ వందునిన్రోం, కోదుగలముడైయ
పావాయ్ ఎళున్దిరాయ్ పాడిప్పఱైక్కొణ్డు
మావాయ్ పిళన్దానై మల్లరై మాట్టియ
దేవాది దేవనై చ్చెన్రు నాం శేవిత్తాల్
ఆవా వెన్రారాయ్ న్దరుళేలో రెంబావాయ్ 8

తూర్పు తెల్లబడినది. పాలిచ్చు గేదెలు తలుగులు విడవబడినవై పచ్చిక మేయుటకు పొలములందు సంచరింపబోయినవి. తోడివారిని జత వీడి పోకుండ కలియగట్టుకొని మేము నిన్ను పిలువ నీ వాకిట వచ్చి నిలిచితిమి. కుతూహలము కలదానా! లెమ్ము. కేశి యను గుఱ్ఱము నోటిని జీల్చి చాణూరుడు, ముష్టికుడు మున్నగు మల్లుర గూల్చి నిత్య సూర్యుల కధీపుడైన శ్రీ కృష్ణుని నోరార కీర్తించి ఢాది వాద్యములతో అతనిని జేరి ఉపాసించితివేని అతడు బాగుగ విచారించి తీర్చును.

తూమణి మాడత్తు శుట్రుం విళక్కెరియ
తూపం కమళ త్తుయిలణై మేల్ కణ్వాలరుమ్
మామాణ్ మగళే! మణిక్కదవం తాళ్ తిఱవాయ్
మామీర్! అవళై యెళుప్పీరో? ఉన్ మగళ్ తాన్
ఊమైయో? అన్రి చ్చెవిడో? అనన్దలో?
ఏమప్పెరున్దుయిల్ మన్దిరప్పట్టాళో
మామాయన్ మాదవన్ వైకున్దన్ ఎన్రెన్రు
నామం పలవుం నవిన్రేలో రెంబావాయ్ 9

ఏ దోషమును లేని రత్నాలతో నిర్మింపబడిన భవనములో నలువంకల మంగళకర దీపములు వెలుగుచుండగా ధూపము మున్నగు వాని సుగంధము లెల్లడ క్రమ్ముకొనగా, మెత్తని పరుపు మీద పవళించియున్న మామ కూతురా! నవరత్న మయమగు వాకిలి గడియను తీయుము. అత్తగారూ! మీ కూతురిని లేపగూడదా? మీ కూతురు మూగదా? లేక చెవిటిదా? సోమరితనముతో నిదురించుచున్నదా? ఆశ్చర్యకర గుణములు, చర్యలు గల శ్రీమన్నారాయణుని వేయి నామములను పాడితిమి కదా! (నిద్ర లేపుటకు)

నోట్ట్రు చ్చువర్కం పుగుగిన్ర అమ్మనాయ్
మాట్ర్రముంతారారో వాసల్ తిఱవాదార్
నాట్ర్రత్తుళాయ్ ముడి నారాయణన్ నమ్మాల్
పోట్ర్రప్పఱై తరుం పిణ్ణియనాల్ పణ్డోరునాళ్
కూట్ర్రత్తిన్ వాయ్ వీళింద కుంబకరణనుం
తోట్ర్రుం ఉనక్కే పెరున్తుయిల్ తాన్ తన్దానో?
ఆట్ర అనన్దలుడై యాయ్! అరుఙ్గలమే!
తేట్ర మాయ్ వందు తిఱవేలో రెంబావాయ్ 10

వ్రతమును పూర్తి చేసి స్వర్గ సౌఖ్య ఫలము పొందగోరుదానా! వాకిలి తెఱవకున్నను ఒక మారు మాటయైనా పలుకరాదా? సువాసనతో గూడిన తులసీ దళమును శిరమున దాల్చిన నారాయణుడు మనచే కీర్తింపబడి మెచ్చి వ్రతాచరణమునకు వలసిన అవకరణములను అనుగ్రహించును. మునుపు యముని నోట జొచ్చిన కుంభకర్ణుడు ఓడిపోయి తన నిద్దురను నీకిచ్చి పోయెనా! మాకు శిరోభూషణము వంటిదానా! మేలుకొనుము. తెలివొంది వాకిలి తెరువుము.

కట్ర్రుక్కరవై క్కణఙ్గళ్ పలకఱన్దు
శెట్రార్ తిరలళియ చ్చెన్రు శెరుచ్చెయ్యుమ్
కుట్ర మొన్ఱిల్లాద కోవలర్ తం పొఱ్ కొడియే!
పుట్ర్రరవల్ గుల్ పునమయిలే! పోదరాయ్
శుట్ర్రత్తుత్తోళిమార్ ఎల్లారుం వన్దు నిన్
ముట్ర్రం పుగున్దు ముగిల్ వణ్ణన్ పేర్ పాడ
శిట్రాదే పేసాదే శెల్వప్పెండాట్టి! నీ
ఎట్ర్రుక్కురంగుం పొరుళేలో రెంబావాయ్ 11

తొలి యీత ఆవుల మందలను పాలుపిదుగువాడును, శత్రువుల నెదుర్కొని పోయి నాశనమొనర్చు వాడును, దోషములు అవలేశమును లేని వాడును అగు శ్రీ కృష్ణునకు ప్రేమపాత్రురాలగుదానా! బంగారు తీగవంటిదానా! విపుల జఘనము గల దానా! అడవిలో స్వేచ్ఛగా తిరుగు నెమలి వంటిదానా! మేలుకొనుము. నీకు చుట్టమగు చెలికత్తెలెల్లరు నీ ముంగిలి చేరి నీలమేఘ శ్యాముడగు శ్రీ కృష్ణుని దివ్య నామమలను కీర్తించుచుండగా కిమ్మనక బదులు చెప్పక నిదురించుచున్నావేల?

కనైత్తిళం కట్రెఋమై క్కన్రుక్కిఱజ్గి
నినైత్తు ములై వళియే నిన్రు పాల్ శోర
ననైత్తిల్లం శేరాక్కుం నచ్చెల్వన్ తజ్గాయ్
పనిత్తలై ళ నిన్ వాశల్ కడైపట్రి
శినత్తినాల్ తెన్నిలజ్గైక్కోమనై చ్చెట్ర
మనత్తుక్కినియానై ప్పాడవుం నీ వాయ్ తిఱవాయ్
ఇనిత్తా నెళుందిరాయ్ యీదెన్న పేరుఱక్కమ్!
అనైత్తిల్లత్తారుమ్ అరిన్దేలో రెంబావాయ్ 12

లేగదూడలు గల గేదెలు తమ దూడలను తలచిన మాత్రమున పొదుగులనుండి స్రవించు పాల వెల్లువచేత బురదయైన ముంగిలి కలదానా! మేము నీ ఇంటి వాకిట తలమీద మంచు కురియుచుండ నిలిచి లంకాపురిని పాలించు రావణుని చంపినవాడును, మనస్సునకు అభిరాముడగువాడును అగు శ్రీ రాముని కీర్తించుచున్నప్పుడు నీవు నోరు తెరవకున్నావు. ఇకనైన మేలుకొనుము. ఇదేమి మొద్దు నిద్దుర! మా రాక తెలిసి అన్ని యిండ్లవారును లేచిరి కదా!

పుళ్ళిన్ వాయ్ కీణ్డానై పొల్లా అరక్కనై
క్కిళ్ళిక్కళైన్దానై క్కీర్తిమై పాడిప్పోయ్
పిళ్ళైగళెల్లారుం పావైక్కళం బుక్కార్
వెళ్ళి యెళున్దు వియాళ ముఱజ్గిట్రు
పుళ్ళుం శిలంబినగాణ్ పోదరి క్కణ్ణినాయ్
క్కుళ్ళక్కుళిర కుడైందు నీరాడాదే
పళ్ళిక్కడత్తియో పావాయ్! నీ నన్నాళాళ్
కళ్ళన్దవిర్ న్దు కలన్దేలో రెంబావాయ్ 13

బకాసురుని నోరు చీల్చినవాడును, క్రూరుడగు రావణుని గడ్డిపోచవలె గిల్లి వేసిన శ్రీ రాముని వీర చరిత్రమును కన్యలందరును పాడుచు వ్రతానుష్ఠానమునకై శ్రీకృష్ణుని కలుసుకొనుటకు ఏర్పడిన స్థలము చేరిరి. శుక్రుడు ఉదయించెను. బృహస్పతి అస్తమించెను. పక్షులు కూయసాగినవి. పద్మములవంటి కన్నులు కలదానా! నీవు ఈ శుభదినమున నీళ్ళలో చక్కగా మునిగి స్నాన మొనర్పకుండ పరుండి ఉండదగునా? కపటముడి లేచి మమ్ము కలిసిగొన రమ్ము.

ఉజ్గళ్ పుళైక్కడై తోట్టత్తు వావియుల్
శెజ్గళునీర్ వాయ్ నెగిళ్ న్దు అంబల్వాయ్ కూంబినగాణ్
శెజ్గళ్ పెడిక్కూట్టై వెణ్ పల్ తవత్తవర్
తజ్గళ్ తిరుక్కోయిల్ శజ్గిడువాన్ పోగిన్రార్
ఎజ్గళై మున్నం ఎళుప్పువాన్ వాయ్ పేశుమ్!
నజ్గాయ్! ఎళుందిరాయ్ నాణాదాయ్! నావుడైయాయ్!
శజ్గోడు శక్కరం ఏందుం తడక్కైయన్
పజ్గయక్కణ్ణానైప్పాడేలో రెంబావాయ్ 14

మీ యింటి దొడ్డిలోని నడబావిలో తామరలు వికసించి కలువలు ముకుళింప సాగినవి. కావి వస్త్రముల దాల్చిన, శుభ్రములైన దంతములు కలవారలైన సన్యాసులు తమ తమ గుళ్ళు తెఱువ శంఖమును ఊదుచు బోవుచున్నారు. ముందు మమ్ము వచ్చి లేపెదనని నీవు బీరములు పలికితివి. కాని చెప్పినట్లు చేయవైతివి. త్వరగా లేచి తీయని పలుకులతో మాకు ఇంపు కలుగ పంకజాక్షుని కీర్తింపుము

ఎల్లే! ఇళజ్గిళియే! యిన్నం ఉఱజ్గుదియో!
శిల్లెన్రళై యేన్! నంగైమీర్! పోదురుగిన్రేన్
వల్లై ఉన్ కట్టురైకళ్ పణ్డే ఉన్ వాయ్ అఱిదుం
వల్లీర్గళ్ నీజ్గళే నానేదా నాయిడుగ
ఒల్లై నీ పోదాయ్ ఉనక్కెన్న వేఱుడైయై
ఎల్లారుం పోన్దారో? పోన్దార్ పోన్దెణ్ణిక్కోళ్
వల్లానై కొన్రానై మాట్రారై మాట్రళిక్క
వల్లానై మాయనై ప్పాడేలో రెంబావాయ్ 15

లే ఱిలక పలుకులు కలదానా! మేము వచ్చిన తరువాత గూడ నిదురించుచున్నావా? గుణాలంకృతరాలా! కొసరి కొసరి పిలువకుడు నేనే వచ్చెదను. మాట నేర్పు కలదానా! నీ ప్రతినలు, సామర్థ్యము ముందే యెఱుంగుదుము. మాటలలో మీరే సామర్థ్యము కలవారు లెండు, సరే లెమ్ము, చెలులందరు వచ్చిరా? అందరు వచ్చిరి. నీవే వచ్చి లెక్కించుకొనుము. బలవంతమగు కువలయపీడమను మదపుటేనుగును గూల్చిన వాడును, శత్రువుల మదమణంచినవాడును అగు శ్రీకృష్ణుని, మాయలలో ఆరితేరిన వానిని కీర్తించుటకు రమ్ము.

(గోపికలు నందభవనమున కరుదెంచి ప్రార్థించుచున్నారు)
నాయకనాయ్ నిన్ర న న్ద గోపనుడయ
కోయిల్ కాప్పానె! కొడితోన్రుం తోరణ
వాయిల్ కాప్పానే మణిక్కదవ న్తాళ్ తిఱవాయ్
ఆయర్ శిఱుమీయరోముక్కు అఱై పఱై
మాయన్ మణివణ్ణన్ నెన్నలే వాయ్ నేర్ న్దాన్
తూయోమాయ్ వ న్దోం తుయిలెళప్పాడువాన్
వాయాల్ మున్న మున్నం మాట్రాదేయమ్మా ! నీ
నేశ నిలైకదవం నీక్కేలో రె మ్బావాయ్ 16

మా కందఱకు ప్రభువగు నందగోపుని యొక్క భవనమును రక్షించువాడా! ధ్వజముతో ప్రకాశించు తోరణపు వాకిలిని కాచువాడా! మణి మయమగు తలుపుల యొక్క గడియను తెఱవుము.ఆశ్చర్యకరములగు చేష్టలు గలవాడును, నీలమణివలె ప్రకాశించు శరీరకాంతి కలవాడు నగు శ్రీ కృష్ణుడు మంచిచెడ్డలెఱుగని గొల్లకన్ని యల మగు మాకు నిన్ననే వ్రతాచరణమునకు తాళవాద్యము నొసగుదునని మాట యిచ్చెను. అట్టి కృష్ణుని కీర్తింపవచ్చితిమి. మొట్ట మొదటనే మాఱు మాట పలుకకుము. గడపలకు చక్కగా దవిలియున్న తలుపులను తెఱువుము.

అమ్బరమే తణ్ణీరే శోరే యఱశ్శెయ్యుమ్
ఎమ్బెరుమాన్! న న్దగోపాలా! ఎళు న్దిరాయ్!
కొమ్బనార్ క్కెల్లా మ్ కొళు న్దే! కులవిళక్కే!
ఎమ్బెరుమాట్టి యశోదాయ్ అఱివుఱాయ్
అమ్బర మూడఱుతోఙ్గి యులకళన్ద
ఉమ్బర్ కోమానే! ఉఱ ఙ్గా దెళున్దిరాయ్
శెమ్బొర్ కళాలడి చ్చెల్వా! బలదేవా!
ఉమ్బియుం నీయుం ఉఱఙ్గేలో రె మ్బావాయ్. 17

వస్త్రము, చల్లని నీరు,అన్నము మున్నగు వానిని అర్థులకు మిక్కిలిగా దానముచేయువాడవు,మా కెల్ల ప్రభుడవునగు నందగోపాలా! మేలుకొనుము. లేగొమ్మ వంటి స్త్రీలకు నాయకురాలవును,గోపకులమునకు రత్న దీపమగుదానవు నగు యశోదాదేవి! మేలుకొనుము. భూమి ఆకాశముల మధ్యభాగమెల్లనిండి లోకముల నెల్లకొలిచి దేవతల కెల్ల ప్రభుడవైన శ్రీ కృష్ణా! లెమ్ము, మేలైన బంగారు గండ పెండేరమును రునకు గుర్తుగా ధరించిన శ్రీ మంతుడనగు బలరామా! తమ్మునితో నీవును మేలుకొనుము.

ఉన్దు మదగళిట్రన్ ఓడాదతోళ్ వలియన్!
నన్దగోపాలన్ మరుమగళే! నప్పిన్నాయ్!
కన్దం కమళుం కుళలీ కడై తిఱవాయ్
నన్దు ఎజ్గుం కోళి యళైత్తనగాణ్ మాదవి
ప్పన్దల్ మేల్ పల్ కాల్ కుయిలినజ్గళ్ కూవినకాణ్
నన్దార్ విరలి! ఉన్ మైత్తునన్ పేర్ పాడ
శెన్దామరై క్కైయాల్ శీరార్ వళై యొలిప్ప
వన్దు తిఱవా య్ మగిళ్ న్దేలో రె మ్బావాయ్. 18

మదజలధారలు కురియు ఏనుగులు కలవాడును, చెక్కు చెదరని భుజ బలము కలవాడుననగు నందుని యొక్క కోడలా! నీళాదేవీ! సుగంధము విరజిమ్ము కొప్పు కలదానా! గడియ తెఱువుము. కోళ్ళు నలువంకల తిరుగుచు కూయుచున్నవి,మాధవీ లతల పొదలందు కోకిలలు కమ్మగా పాడుచున్నవి. క్రీడార్థ కందుకమును చేతబట్టు కొనియే నిదురించుచున్నదానా! వల్ల భుని దివ్యనామములను కీర్తింప వచ్చితిమి. అందముగులుకు గాజులు గలగలమని చప్పుడు చేయుచుండ ఎర్రతామరలవంటి చేతులతో తలుపులు తెరువుము.

కుత్తువిళక్కెరియ క్కోట్టుక్కాల్ కట్టిల్మేల్
మెత్తెన్ర పఞ్చశయన త్తిన్ మేలేరి
కొత్తలర్ పూజ్గుళల్ నప్పినై కొంగై మేల్
వైత్తుక్కిడ న్ద మలర్ మార్ బా! వాయ్ తిఱవాయ్
మైత్తడజ్కణ్ణినాయ్! నీ ఉన్ మణాళనై
ఎత్తనైపోదుం తుయిలెళ వొట్టాయ్ గాణ్
ఎత్తనై యేలు మ్ పిరివాట్ర గిల్లాయాల్
తత్తువమన్ర తగవేలో రె మ్బావాయ్. 19

నెలకొన్న దీపములు ప్రకాశించుచుండను దంతముతో చెక్కబడిన కాళ్ళతో ఒప్పుచున్న మంచము మేద చల్లదనము- అందము- సువాసన- తెల్లదనము మృదుత్వము కలిగిన మేలైన పరుపుమీద వికసించిన పువ్వులను కొప్పున దాల్చియున్న సీతాదేవియొక్క స్తనముల మీద యురము మోపి నిదురించుచున్నవాడా! లేచి యొక మాట పలుకుము, కాటుకపూయబడిన విశాలములైన కన్నులు కలదానా! క్షణకాల మైన ప్రియునెడబాసి యుండలేవు కదా! ఇది తగదు సుమా!

ముప్పత్తుమూవర్ అమరర్కు మున్సెన్రు
కప్పం తవిర్కుం కలియే! తుయిలెళాయ్
శెప్పముడై యాయ్! తిరలుడైయాయ్! శెత్తార్కు
వెప్పం కొడుక్కు మ్ విమలా! తుయిలెళాయ్
శెప్పన్న మెన్ములై చ్చెవ్వాయ్ చిరుమరుజ్గుల్
నప్పిన్నై నంగాయ్! తిరువే! తుయిలెళాయ్
ఉక్కముం తట్టొళియమ్ తన్దు ఉన్ మణాళనై
ఇప్పోదే ఎమ్మై నీరాట్టేలో రె మ్బావాయ్ 20

అష్టవసువులు, ఏకాదశరుద్రులు, ద్వాదశాదిత్యులు,ఇంద్రుడు, ప్రజాపతియగు ముప్పది ముగ్గురు దేవతలకు, ముందు నిలచి, వారి భయమును మాన్పి, వారు తమ శత్రువులకు కప్పములు చెల్లింపకుండా రక్షించునట్టి దేవా! విమలుడగువాడా! నిదుర మేలుకొనుము. బంగారు గిండ్ల వంటి స్తనములు, సన్నని నడుము పవళమువలె ఎర్రనైన పెదవికల నీళాదేవీ! మేలుకొనుము. ఆలవట్టము, అద్దము నిచ్చి నీవల్లభుని వెంటనే మము జేర బంపుము.

ఏట్ర కళజ్గళ్ ఎదిర్ పొజ్గి మీదళిప్ప
మాట్రాదే పాల్శొరియుమ్ వళ్ళల్ పెరుంబశుక్కళ్
అట్రపడైతాన్ మగనే! అరివురాయ్
ఊట్రముడై యాయ్! పెరియాయ్ ! ఉలగినిల్
తోట్రమాయ్ నిన్ర శుడరే! తుయిలెళాయ్
మాట్రార్ ఉనక్కు వలితొలై న్దు ఉన్ వాశర్కణ్
అట్రాదువన్దు ఉన్ అడిపణియు మాపోలే
పోట్రియామ్ వన్దోంపుగళ్ న్దే లోరెమ్బావాయ్ 21

పట్టిన పాత్రలునిండి యంచులు దిగజార మిక్కిలిగా పాలిచ్చునట్టివై లెక్కింప నలవికానన్నివైన యాలమందలకు ప్రభువైన నందగోపుని కుమారా! కృష్ణా! మేలుకొనుము. వేద ప్రతిపాద్యుడవై వేదములకు నెరుంగరాని పేర్మికల మిక్కిలితేజము గలవాడా! మేలుకొనుము.పగవారు బలము చెడి గుండె నిబ్బరము లేక నీ విశాల భవనము ముందు నిలిచి నీ చరణముల పై బడు విడమున మేము స్తుతించుచు వచ్చి యాశ్రయించి యున్నాము.

అజ్ఞణ్మాఞాల త్తరశర్ అభిమాన
పజ్గమాయ్ వన్దునున్ పళ్ళిక్కట్టిర్ కీళే
శఙ్గమిరుప్పార్ పోల్ వన్దు తలై ప్పెయ్ దోయ్
కిఙ్గణివాయ్ చ్చెయ్ ద తామరై ప్పూపోలె
శెఙ్గణ్ శిరిచ్చిరుదే యెమ్మేల్ విలియావో
తిఙ్గళుం ఆది త్తియను మెళున్దాఱ్పోల్
అఙ్గేణిర ణ్డోణ్డు ఎఙ్గళ్ మేల్ నోక్కుదియేల్
ఎఙ్గళ్ మేల్ చాపమిళ న్దేలో రెమ్బావాయ్ 22

రాజులెల్లరు గర్వము చెడి నీ సింహాసనము క్రింద గుంపులుగాడి కొలువున్నట్లు మీ మంచముచుట్టు మూగియున్నాము. గజ్జెలనోళ్ళవలె కొంచెముగా మూసికొనబడి యున్న ఎర్రదామరవంటి కన్నులు మెల్లమెల్లగా విచ్చుకొనగా మమ్ము ఆశ్రితులను చూడుము. చంద్ర సూర్య లుదయించినట్లు ఒప్పు ఇరు కన్నులతో మమ్ము కటాక్షించితివేని మా పాపములెల్ల తీరిపోవును.

మారి మలై ముళఞ్జిల్ మన్నిక్కిడ న్దు ఉఱఙ్గుమ్
శీరియశిఙ్గం అరివుట్రు త్తీవిళిత్తు
వేరిమయిర్ పొఙ్గ ఎప్పోదుమ్ పేర్ న్దుదరి
మూరి నిమిర్ న్దు ముళఙ్గిప్పుఱప్పట్టు
పోదరుమా పోలే నీ పూవై ప్పూవణ్ణా! ఉన్
కోయిల్ నిన్రిఙ్గనే పోన్దరుళి కోప్పుడైయ
శీరియ శిఙ్గాశన త్తిరున్దు యాంవన్ద
కారియం ఆరాయ్ న్దరుళేలో రెమ్బావాయ్ 23

వానకాలమున గుహలో నిద్రించు సింహము మేలుకొని అగ్ని కణముల వలె ప్రకాశించుచున్న కన్నులు తెరచి పరిమళముగల జూలు విదలించి శరీరమంతయు విదిలించుకొని నిక్కి యెడలు విరచుకొని గర్జించి మెల్లగా కదలునట్లు నీవు నీ శయన మందిరము వీడి ఇచ్చటికి వచ్చి శిల్ప సౌందర్యముతో ఒప్పుచున్న సింహాసనము మీద వెలసియుండి మేము వచ్చిన కార్యమును పరిశీలించి అనుగ్రహింపుము.

అన్ను ఇవ్వులగం అళ న్దాయ్ అడిపోట్రి
శె న్రజ్గు తైనిలంగై శెట్రాయ్! తిఱల్ పోట్రి
పొన్రచ్చగడం ఉదైత్తాయ్! కళల్ పోట్రి
కన్దుకుణిలా వెఱి న్దాయ్! కళల్ పోట్రి
కున్దు కుడైయా వెడుత్తాయ్! కుణం పోట్రి
వెన్రుపగై కెడుక్కు మ్ నిన్ కైయిల్ వేల్ పోట్రి
ఎన్రెన్రుమ్ శేవగమె యేత్తిప్పఱై కొళ్వాన్
ఇన్రుయామ్ వన్దోం ఇరఙ్గేలో రె మ్బావాయ్ 24

మునుపు ఈ లోకమును రెండడుగులతో కొలిచినవాడా! నీ అడుగులకు మంగళము. లంకానగరమును జేరి రాక్షసుల నిరసించినవాడా! నీ భుజబల సామర్థ్య మునకు మంగళము.శకటాసురుని తన్ని కూల్చినవాడా! నీ కీర్తికి మంగళము,వత్సాసురుని కర్రవలె విసరి, కపిత్థాసురుని గూల్చినవాడా! నీ యడుగులకు మంగళము, గోవర్ధనమును గొడుగుగా పట్టినవాడా! నీ గుణములకు మంగళము. విరోధులను సమూలముగా నాశమొనర్చు నీ చేతిలోని బల్లెమునకు మంగళము. ఈ తీరున నీ వై భ వముల కీర్తించి నీ వొసగు ఉపకరణముల గొనిపోవ వచ్చితిమి. కృషి చేయుము.

ఒరుత్తిమగనాయ్ పిఱ న్దు ఓరిరవిల్
ఒఱుత్తిమగనాయ్ ఒళిత్తువళర
తిరుక్కిలానాగి త్తాన్ తీఙ్గునినై న్ద
కరుత్తై ప్పిళ్లై ప్పిత్తు కఙ్జన్ వయిట్రిల్
నెరుప్పెన్న నిన్ర నెడుమాలే ఉన్నై
అడుత్తిత్తు వన్దోమ్ పఱై తరుదియాగిల్
తిరుత్తక్క శెల్వముమ్ శేవగముమ్ యాంపాడి
వరుత్తముం తీర్న్దు మగిళ్ న్దెలో రెమ్బావాయ్ 25

సాటిలేని దేవకీదేవికి పుత్రుడవై పుట్టి ఆ రాత్రియే యశోదాదేవికి కుమారుడవై దాగి పెరుగుచు పిదప ఓర్వలేక ద్రోహము తలపెట్టిన కంసుని తలంపుల వమ్ము చేసి అతని కడుపున చిచ్చువలె నిలిచినవాడా! ఆశ్రితులందు అభిమానం కలవాడా! మిమ్ము కోరుచు నీ చరణముల నాశ్రయించితిమి, మా కోరికల దీర్తువేని గొప్ప సంపదలు కలవారమై మీ ర చరిత్రముల నెల్లపుడు కీర్తించుచు ఏ వ్యసనమును లేక సంతోషముతో నుందుము.

మాలే! మణివణ్ణా! మార్ గళి నీరాడువాన్
మేలై యార్ శెయ్ వనగళ్ వేణ్డువన కేట్టియేల్
ఞాలత్తై యెల్లా మ్ నడుఙ్గ మురల్వన
పాలన్న వణ్ణత్తు ఉన్ పాఞ్చ జశన్నియమే
పోల్ వన శఙ్గఙ్గళ్ పోయ్ ప్పాడుడై యనవే
శాల పెరు మ్పఱైయే పల్లాణ్డిశైప్పారే
కోలవిళక్కే! కొడియే విదానమే!
ఆలనిలై యాయ్! అరుళేలో రెమ్బావాయ్ 26

ఆశ్రితులందు వ్యామోహము కలవాడా! నీలమణివంటి ప్రకాశము కలవాడా!ధనుర్మాస వ్రతాచరణమునకు పూర్వుల ఆచారము ననుసరించి వలసిన పరికరము లేవనగా వినుము. భూమియెల్ల కంపించునట్లు శబ్దముచేయు పాలవంటి వన్నెకల నీ పాంచజ న్యమును బోలిన శంఖమును, గొప్ప వాద్యములు, వైతాళికులు, మంగళ దీపములు, ధ్వజములు, వితానములు వలయును, మునుపు మర్రి ఆకుపై పరుండినవాడా! అనుగ్రహింపుము.

కూడారై వెల్లుమ్ శీర్ గోవిన్దా! ఉన్దన్నై
ప్పాడి ప్పఱైకొణ్డు యాం పెఱుశమ్మానమ్
నాడు పుగళుమ్ పరిశినాల్ నన్రాగ
శూడగమే తోళ్వళైయే తోడే శెవిప్పూవే
పాడగమే యెన్రనై యప్పల్ కలనుం యామణివో మ్
ఆడై యుడుప్పో మ్ ఆదన్ని న్నే పాల్ శోఱు
మూడ నెయ్ పెయ్దు ముళంగై వళివార
కూడి యిరున్దు కుళిర్ న్దేలో రెమ్బావాయ్ 27

కూడని వారిని జయించు గుణముగలవాడా! గోవిందా! నిన్ను పొగడ పొంద దగిన పరికరముల నెల్ల బడసి మేము గై కొనగల బహుమానము లేవనగా వినుము.చేతులకు కేయూరములు, కుండలములు, కర్ణావతంసములు, పాదకటకములు, నూపురములు మున్నగు సొమ్ములు ధరింతుము. పట్టు చీరలు కట్టెదము. క్షీరాన్నము నిండుగా నేయిబోసి నీతోగూడియుండి అనుభవింతుము. నెమ్మనములు చల్లబడ గందుము.

కఱవైగళ్ పిన్ శెన్రు కానమ్ శేర్ న్రున్బోమ్
అఱివొన్రు మిల్లాద ఆయ్ కులత్తు ఉ న్దన్నై
పిఱవి పెఱు న్దనై పుణ్ణియమ్ యాముడై యోమ్
కుఱై వొన్రు మిల్లాద గోవిన్దా! ఉన్దన్నోడు

ఉఱవేల్ నమక్కిఙ్గొళిక్క వొళియాదు
అరియాద పెళ్ళై గళోమ్ అన్బినాల్ ఉన్దన్నై
చిరు పేరళై త్తనవుం శీరి యరుళాదే
ఇఱైవా! నీ తారాయ్ పఱయే లోరెమ్బావాయ్ 28
ఆవుల వెంటబోయి అడవులలో తిరుగుచు శరీరము పోషించుకొనుచు ఏ జ్ఞానములేక గొల్లపల్లెలో బుట్టిన మేము నిన్ను మా జాతిలో చేరిన వానినిగా బడయ తగినట్టి గొప్ప పుణ్యము చేసితిమి. ఏ కొఱతయు లేని గోవిందా! సర్వలోకములకుప్రభువగువాడా! నీతో మాకు గల సంబంధము నీ చేతను, మా చేతను మాన్పుటకు వీలుకానిది.లొకజ్ఞాన మించుకయు లేని బాలలము.నిన్ను పేరు పెట్టి పిలిచినందులకు కోపింపక మా కోరికలు తీర్చి అనుగ్రహింపుము.

శిట్రం శిఱుకాలే వన్దు ఉన్నై చ్చేవిత్తు ఉన్
పొత్తామరై యడియే పోట్రుమ్ పొరుళ్ కేళాయ్
పెట్రం మేయ్ త్తుణ్డుం కులత్తిల్ పిఱ న్దు నీ
కుట్రేవల్ ఎఙ్గలై క్కొళామత్ పోగాదు
ఇట్రైపఱై కొళ్వా నన్రుకాణ్ గోవిన్దా!
ఎట్రైక్కుమ్ ఏళేళుపిఱవిక్కుమ్ ఉన్దన్నోడు
ఉట్రేయ్ మేయావోం ఉనక్కే నామాట్చెయ్ వోమ్
మట్రెనఙ్కామఙ్గల్ మాట్రేలో రెమ్బావాయ్ 29
తెల్లవారుజామున వచ్చి మిమ్ము సేవించి తామరలవంటి మీ యడుగుల కీర్తించుటకు ప్రయోజనమును వినుము. పశువులను కడుపార మేపి పిదప తాము భుజించునట్టి స్వభావముగల గొల్ల కులమున బుట్టిన మీరు మా వలన కైంకర్యములు చేయించుకొనక పోరాదు. నేడు ఏ ప్రయోజనమును పొందకుండ వదలిపోము. ఏ కాలమునకు ఏడు జన్మములకును మీతో చుట్టరికము గలవారమై యుందుము. మీ కే సేవలో చేయువారమగుదుము. మాకు గలుగు వేరు కోరికల మాన్పి యను గ్రహింపుము.

వఙ్గక్కడల్ కడై న్ద మాధవనై క్కేశవనై
త్తిఙ్గళ్ తిరుముగత్తు చ్చేయిళైయార్ శె న్రిఱైఞ్జి
అఙ్గప్పరైకొణ్డ వాట్రై అణిపుదువై
ప్పైఙ్గమల త్తణ్డెరియ ప్పట్టర్ పిరాన్ కోదైశొన్న
శఙ్గత్తమిళ్ మాలై ముప్పదు న్తప్పామే
ఇఙ్గిప్పరిశురైప్పార్ ఈరిరణ్డు మాల్వరై తోళ్
శెఙ్గణ్ తిరుముగత్తు చ్చెల్వత్తిరుమాలాల్

ఎజ్ఞ్గం తిరువరుళ్ పెట్రు ఇ న్బుఱువ రెమ్బావాయ్ 30

క్షీర సాగరమును మథించి దేవతలకమృత మొసంగిన మాధవుని, కేశవుని సంపూర్ణచంద్రుని వంటి ముఖములుగల గోప కన్యలు కీర్తించి రేపల్లెలో వ్రత పరికరములు పొందిన విధమును భూలోకమున కలంకారమైన శ్రీ విల్లిపుత్తూరులో వసించుచు వికసించిన పద్మముల మాలను ధరించిన శ్రీ విష్ణుచిత్తుల కుమార్తెయగు గోదాదేవి శబ్దార్థ రసభరితములయిన ముప్పది పాశురములలో వివరించెను. దీనిని విడువక అనుసంధాన మొనర్చువారు గొప్ప పర్వతముల పోలిన నాలుగు భుజములును, ఎర్రని కన్నులును, లక్ష్మీకరమగు ముఖమును, సర్వైశ్వర్యములును గల వాడైన శ్రీయఃపతియగు నారాయణునివలన ఏచోటను సాటిలేని కృపను బడసినవారలై బ్రహ్మానందాను భవము కలవారై యుందురు.

కర్కటే పూర్వ ఫల్గున్యాం తులసీంకాననోద్భవాం
పాండ్యే విశ్వంభరాం గోదాం వందే శ్రీరంగనాయకీమ్

***ఆండాళ్ దివ్య తిరువడిగళే శరణమ్***

కోదై పిరన్ద మూర్ గోవిందన్ వాళుమూర్
శోదిమణిమాడ మ్ తోన్ఱుమూర్
నీదియాల్ నల్ల పత్తర్ వాళుమూర్ నాన్మరైకళ్ ఓదుమూర్
విల్లిపుత్తూర్ వేదక్కోనూర్

పాదకజ్గళ్ తీర్కుం పరమనడి కాట్టు మ్
వేదం అనైత్తుక్కు మ్ విత్తాగు మ్ - కోదై తమిళ్
ఐయై న్దు మై న్దు మ్ అరియాద మానిడరై
వైయ మ్ శుమప్పదు మ్ వ మ్బు

తిరువాడి ప్పూరత్తు శెగత్తు దిత్తాళ్ వాళియే
తిరుప్పావై ముప్పదు మ్ శెప్పినాళ్ వాళియే
పెరియాళ్వార్ పెత్తెడుత్త పెణ్ పిళ్ళై వాళియే
పెరు మ్బుదూర్ మామునిక్కు ప్పిన్నానాళ్ వాళియే
ఒరు నూర్ట్రు నార్పత్తు మూన్ఱురైత్తాళ్ వాళియే
ఉయరరజ్గర్కే కణ్ణి యుగ న్దళిత్తాళ్ వాళియే
మరువారు మ్ తిరుమల్లి వళ నాడి వాళియే
వణ్ పుదువై నగర్ కోదై మలర్ ప్పదజ్గళ్ వాళియే